**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 01 మార్చి, 2021.

## ఆశ్రమంలో అవినీతి నిగ్గుతేల్చాలి

**విచారణకు సిపిఐ(యం) డిమాండ్**

కమలనాథుల చీకటి డీల్, ఇద్దరు బిజెపి నేతలు, 30 కోట్ల దందా అని పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఈ దందాలో నేరస్తులెవరో బిజెపి వెల్లడించాలి. 400 కోట్ల రూపాయల లావాదేవీలతో కూడుకున్న ఈ వ్యవహారంపై రిటైర్డ్ న్యాయమూర్తితో న్యాయ విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది. ఈ ఆశ్రమం అందులోని రికార్డులతో సహా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకొని సాక్ష్యాధారాలు తారుమారు చేయకుండా చూడాలి. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ నిఘా సంస్థలు సేకరించిన సమాచారాన్ని ప్రజలకు వెల్లడించాలి.

రోజూ నీతి గురించి మాట్లాడే బిజెపి ఈ దందా వాస్తవాలేమిటో బహిరంగంగా ప్రకటించాలని కోరుతున్నాం. బిజెపి కేంద్ర నాయకత్వం దీనిపై స్పందించాలి. ఆర్థిక అవకతవకలనుండి బయటపడేసేందుకు ఇద్దరు బిజెపి నేతలు 30 కోట్లు లంచం తీసుకున్నట్లు వెల్లడికావడం ప్రజల్లో ఆందోళనకి కారణమైంది. ఓ మంత్రి ఈ భారీ అవినీతి లావాదేవీల్లో ఉన్నట్లు ఆరోపణలు ఉన్నందువల్ల ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది. ఈ అవినీతి బాగోతాన్ని వెలికి తీయడంలో రాష్ట్ర ప్రభుత్వం తనవంతు పాత్ర నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. నిర్లక్ష్యం చేస్తే రాజకీయ అవినీతిని కప్పిపెట్టినట్లేనని ప్రజలు భావించాల్సి వస్తుంది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి